www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 17 మే 2024





స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద అప్రమత్తం

ప్రజాశక్తి -నెల్లూరు : ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని సిబ్బందికి కలెక్టర్ ఎం హరినారాయణన్ సూచించారు. గురువారం రూరల్ మండల పరిధిలోని కనుపర్తిపాడు ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద ఏర్పాటుచేసిన రిజిష్టరులో సంతకం చేసిన కలెక్టర్, పోలీసు అధికారులతో కలిసి స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. కౌంటింగ్‌కు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీని పరిశీలించారు. ఈ గ్యాలరీలో రాజకీయపార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు కౌంటింగ్ ప్రక్రియను వీక్షించేందుకు సిసి టీవీలను ఏర్పాటుచేశారు. 8 నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములను మానిటరింగ్ చేసేందుకు మూడు షిఫ్టుల్లో సిబ్బందితో ఏర్పాటుచేసిన కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

మాట్లాడుతున్న కలెక్టర్

కాయ్ రాజా..కాయ్..!

సార్వత్రిక ఎన్నికల ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. 45 రోజులు నువ్వా..నేనా అన్నట్లు ప్రచారం సాగింది. టిడిపి,వైసిపి, కాంగ్రెస్, సిపిఎం నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న పోలింగ్ జరిగిన తరువాత ప్రధాన పార్టీలైన వైసిపి. టిడిపి నేతలు, కార్యకర్తల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పోలింగ్ సరళి చూసి టిడిపి నేతలు తమదే గెలుపనే ధీమాలో ఉన్నారు. వైసిపి నేతలు గ్రామీణ ప్రాంతాల్లోని ఓట్లు తమవేనని, విజయం తమదేననే చెబుతున్నారు. మరోవైపు భారీ స్థాయిలో బెట్టింగ్‌లు కాస్తున్నారు. ఓవైపు ఐపిఎల్, మరో వైపు ఎన్నికలు ఉత్కంఠ సాగుతోన్న వేళ మరో 20 రోజులు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా బెట్టింగ్ కాస్తున్నారు. టిడిపి నేతలు పదికి ఇరవై అంటూ చెబుతున్నారు. వైసిపి నేతలు తగ్గేదేలా అంటున్నారు. 45 రోజుల ప్రచారంలో పాల్గొన్న అభ్యర్థులు ఇతర ప్రాంతాలకు విశ్రాంతి కోసం వెళ్లారు

◆జిల్లాలో భారీగా బెట్టింగ్‌లు
◆రూ.10కి రూ.20 అంటూ టిడిపి నేతల హడావుడి
◆నెల్లూరు రూరల్, కోవూరులోనే అత్యధికం
◆20 రోజులు ఉత్కంఠమే
◆అభ్యర్థులు బయట ప్రాంతాలకు పయనం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

. సార్వత్రిక ఎన్నికలు ముగిశాయి, ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జూన్ 4 మధ్యాహ్నం వరకు వేచిచూడాల్సిందే. ఈనెల 13 వరకు టిడిపి, వైసిపి నువ్వా నేనా అన్నట్లు వ్యవహరించారు. భారీగా బెట్టింగ్‌లు పెట్టుకున్నారు. నగదు, వస్తువులు, విందు, వినోదాలు, విహార యాత్రలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. స్నేహితులు ఫ్రెండ్లీగా విహారయాత్రలు, విందు, వినోదాలు బెట్టింగ్‌లుగా పెట్టుకున్నట్లు సమాచారం. కోట్ల రూపాయలు బెట్టింగ్‌లు సాగినట్లు తెలుస్తోంది. ఇరుపార్టీలు నువ్వా నేనా అన్నట్లు బెట్టింగ్‌లు పెట్టుకున్న నేతలు, కార్యకర్తలు పోలింగ్ తరువాత వైసిపి నేతలు కాస్త మెత్తపడినట్లు సమాచారం. 4వ తేదీన విందు, వినోదాలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఓడినవారు, గెలిచిన వారికి విందు, వినోదాలు ఇచ్చేలా స్నేహితులు పందేలు కాస్తున్నారు. 4వతేదీ రాత్రి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వింత వింత పందేలు సాగుతున్నాయి. కోళ్లు, పొట్టేళ్లు, వస్తువులు, స్కూటర్లు, కార్లు ఇలా ఎవరికి తోచింది వారు పెట్టుకుంటున్నారు. పోలింగ్ తరువాత భారీగా పోలింగ్ జరగడం రాత్రి 12 గంటల వరకు క్యూలో ఉండి వేయడం, ఎండను సైతం లెక్క చేయకుండా పాల్గొనడం, హైదరాబాద్, చెన్నయ్, బెంగుళూరు , విదేశాల నుంచి ఓటర్లు వచ్చారు. వీరంతా రాష్ట్రం కోసం వచ్చారని, అది టిడిపికి ప్లస్ అవుతుందని ఆపార్టీ భావిస్తుంది.





ఉద్యోగస్తులు, పోస్టల్ బ్యాలెట్ భారీగా జరగడం కూడా టిడిపికి అనుకూలమైనవిగా ఆపార్టీ నేతలంటున్నారు. దీంతో టిడిపి నేతలు విజయం తమదే అంటున్నారు. ఈ నేపథ్యంలో వైసిపి నేతలను పందేలకు పిలుస్తున్నారు. ఇందులో ప్రధానంగా నెల్లూరు రూరల్ , కోవూరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున బెట్టింగ్‌లు పెట్టుకుంటున్నారు. జిల్లాలోని నెల్లూరు రూరల్ ప్రత్యేక ఆకర్షణ నిలుస్తోంది. శ్రీధర్‌రెడ్డి ఓడిపోతారని ఆదాల అనుచరులు గెలుస్తారని శ్రీధర్‌రెడ్డి అనుచరులతోపాటు, నగరంలోని పలువురు పెద్దలు పందేల్లో ముందున్నారు. వైసిపి నేతలు కాస్త వెనుకంజు వేసినా , గురువారం సిఎం ఐప్యాక్ ఆఫీసుకు వెళ్లి తాము గెలుస్తున్నామని చెప్పడంతో వైసిపి నేతలు మళ్లీ ఊపందుకున్నారు. ఈ ఉత్కంఠ మరో 20 రోజుల ఉండేలా కనిపిస్తున్నాయి.

అభ్యర్థులు విశ్రాంతికి పయనం..!

నువ్వా నేనా అన్నట్లు 45 రోజులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎప్పుడు ఎండ ముఖం చూడని అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు తిరిగారు. గ్రామాలు, వీధులు, ఇంటింటికి తిరిగారు. పోలింగ్ ముగియడంతో విహార యాత్రలు విశాంత్రికోసం అభ్యర్థులు, కుటుంబ సభ్యులు వెళ్లినట్లు తెలుస్తోంది. టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విస్తృతంగా తిరిగారు. ఎప్పుడు తిరగనంత సేపు జనంలో ఉన్నారు. ప్రశాంతిరెడ్డి కుమార్తెలు, కుమారుడు, కుటుంబ సభ్యులు తిరిగారు. బుధవారం ఉదయం హైదరాబాద్ వెళ్లి, అక్కడ నుంచి విదేశాలకు వెళ్లినట్లు తెలిసింది. వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఆయన భార్య, కుమార్తె నెలరోజుల పాటు జిల్లా వ్యాపితంగా తిరిగారు. వారు హైదరాబాద్ వెళ్లి అక్కడ నుంచి విశ్రాంతికి వెళ్లారు. టిడిపి, వైసిపి అభ్యర్థులు దాదాపు 80 శాతం మంది జిల్లా వదిలి వెళ్లారు. ఒకరిద్దరు మాత్రం ఇక్కడే ఉండి తమకు పనిచేసిన నేతలు, కార్యకర్తలతో కృతజ్ఞతలు తెలిపారు. జూన్ 2 లేదా 3వతేదీ జిల్లాకు వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఫలితాలు తరువాత ఎలాంటి పరిస్థితులుంటాయో చూడాలి.

డాక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

యువతకు రక్తపోటు నివారణపై అవగాహన

ప్రజాశక్తి -నెల్లూరు

నేటి యువతరానికి రక్తపోటు పై అవగాహన ఎంతో అవసరమని ప్రముఖ మెదడు, నరముల వ్యాధి వైద్య నిపుణురాలు డాక్టర్ ఎ. వైష్ణవి అన్నారు, గురువారం స్థానిక మద్రాస్ బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ ఎ. పెంచలయ్య ఆర్థో హాస్పిటల్ ఆవరణలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సిటీ సభ్యులకు ప్రపంచ రక్తపోటు నివారణ దినోత్సవం (వరల్డ్ బిపి డే) సందర్భంగా రక్త పోటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచితంగా బీపీ పరీక్షలు చేశారు. అనంతరం డాక్టర్ ఎ.వైష్ణవి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో 60 ఏళ్ల పైబడిన ప్రతి ముగ్గురిలోనూ ఒకరు రక్తపోటుతో బాధపడుతున్నారన్నారు, డబ్ల్యూ.హెచ్.ఓ వరల్డ్ హైపర్ టెన్షన్ డే 2024 దీమ్ గా "మీ రక్తపోటును కచ్చితంగా కొలవండి.. నియంత్రించుకోవడం ద్వారా ఎక్కువ కాలం జీవించండి" అని ప్రకటించిందన్నారు. అధిక రక్తపోటు రక్తపోటు ఖచ్చితమైన కొలతను నియంత్రించే లక్ష్యంతో, అధిక స్థాయి అవగాహనను ప్రోత్సహించడం దీని లక్ష్యమన్నారు . ప్రపంచవ్యాప్తంగా 1.8 బిలియన్ల అధిక రక్తపోటు సమస్యతో బాధపడుతు తమకు బిపి ఉందన్న విషయాన్ని సైతం నిర్ధారించుకోనేవారే ఉన్నారన్నారు. ఈ సమస్య వల్ల గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, కిడ్నీ, కంటి వ్యాధులు వంటి అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నవారే అన్నారు. ప్రైమరీ హైపర్ టెన్షన్, సెకండరీ హైపర్ టెన్షన్ అని రెండు రకాలుగా వైద్యశాస్త్రంలో పిలుస్తారని తెలిపారు. కార్యక్రమంలో పి.హెచ్.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్ మాట్లాడుతూ ప్రజలకు రక్తపోటు, అధిక రక్తపోటు అంశాలపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. అనంతరం పి.హెచ్.పి సభ్యులు డాక్టర్ ఎ. వైష్ణవిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పీ.హెచ్.పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, సి.వీరయ్య, ఎన్.ప్రసాద్, ఎన్.మాలిని, ఏ.కరుణ కుమారి, బి.అపర్ణ, ఎ.స్రవంతి, బి.శంకర్రావు, పి.మోహను తదితరులు పాల్గొన్నారు.

డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు

జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. గురువారం నిర్వహిం చిన ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్ వలీ, జిల్లా మలేరియా అధికారిణి హుసేనమ్మ ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి సంతపేటలోని బీఈడీ కళాశాల వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ జిల్లాలో తొలకరి చినుకులు పడుతున్నాయని, కృత్రిమ వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డెంగీ దోమలు కృత్రిమ నీటి నిల్వలలోనే గుడ్లు పెట్టి అభివృద్ధి చెంది, ఈ వ్యాధికి ప్రధాన కారణం అవుతాయన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు వైద్యాధికారి డాక్టర్ ఖాదర్ వలీ మాట్లాడుతూ ప్రజలందరూ తప్పని సరిగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని దోమలను లార్వా దశలోనే నిర్మూలించాలని పిలుపునిచ్చారు. జిల్లా మలేరియా అధికారిణి మాట్లాడుతూ జిల్లాలో పడుతున్న వర్షాలకు డెంగీ దోమలు అయిన ఏడీస్ ఈజిప్టై దోమలు వృద్ధి చెందుతాయని, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు తప్పనిసరిగా ఈ సీజన్లో లార్వా సర్వే, ఫీవర్ సర్వే, ఫ్రైడే డ్రై కార్యక్రమాన్ని సక్రమముగా చేసి దోమలను లార్వా దశలోనే నిర్మూలించాలన్నారు. వాడి పడేసిన తొట్లు, తాగి పడేసిన కొబ్బరి బోండాలు, ప్లాస్టిక్ గ్లాసుల, పగిలిన కుండలు, పనికి రాని టైర్లు, వాడని రోళ్లు, డ్రమ్ము లు, కూలర్ లోని నీరు ఎప్పటికప్పుడు శుభ్రపరిచి వాడుకోవాలని, ఫ్రిడ్జ్ వెనుక నీటిలో, మొదలకు వాటిలో డెంగీ దోమలు వృద్ధి చెందుతాయని ఇటువంటి ప్రదేశాలు ఇంటి చుట్టుపక్కల లేకుండా లార్వా సర్వే సక్రమముగా నిర్వహించాలన్నారు. ఒకవేళ జ్వరం వస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి వెళి తగిన చికిత్స తీసుకోవాలన్నారు. జ్వరాన్ని అశ్రద్ధ చేయొద్దన్నారు. డెంగీ దిన పగటి పూట కుడుతుందని కావునా ప్రజలు దోమలు పగటి పూట కుట్టకుండా శరీరాన్ని పూర్తిగా కప్పి ఉండేలా వస్త్రాలు ధరించాలన్నారు, ఈ దోమలు ద్వారానే చికున్ గున్యా కూడా వస్తుందన్నారు. ప్రజలు దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆర్ఎంపిపి ఎంపిలు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

బిసిజి వ్యాక్సినేషన్ అవసరం

ప్రజాశక్తి-కోవూరు: సంవత్సరాలు దాటిన వారిలో రోగ నిరోధక శక్తిని మరింత పెంచేందుకే బీసీజీ వ్యాక్సినేషన్ వేయడం జరిగిందని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరులోని మందబయలు సెంటర్లో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రంలో గురువారం 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రధానంగా ఈ బీసీజీ వ్యాక్సినేషన్ ఇప్పటివరకు చిన్న పిల్లలకు మాత్రమే వేయడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు కూడా ఈ వ్యాక్సి నేషన్ వేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న వంతెన

మలిదేవి కాలువపై వంతెన నిర్మించరూ..
అవస్థల్లో రైతులు, గ్రామస్తులు

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని ముదివర్తి నుంచి ఊటుకూరుకు పోవు మార్గమధ్యలో మలిదేవి కాలువ వంతెన శిథిలావస్థలో ఉన్నందున కాలువపై వంతెన నిర్మించాలని చుట్టుపక్కల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం గ్రామంలోని రైతులు తమ పొలాల్లోకి వెళ్లాలంటే మలిదేవి కాలువ దాటి వెళ్లాలని ఇబ్బందిగా ఉందంటున్నారు. వర్షాకాలం భారీ వర్షాలకు మలిదేవి కాలువ ఉధతంగా ప్రవహించి ప్రయాణికులకు, రైతులకు, వాహనదారులకు వంతెన లేకపోతే చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం ఉన్న వంతెన గుంతల మయంగా మారి పగుళ్లు ఏర్పడ్డాయని వాహనదారులు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విడవలూరు మండలం పూర్తిగా డెల్టా ఏరియా కనుక రైతులు పొలాల్లోకి ఎరువులు తీసుకెళ్లాలంటే చాలా ఇబ్బందులు గురవుతున్నామని వాపోయారు. ఒక ఊరు నుంచి మరో ఊరికి వెళ్లాలంటే మార్గమధ్యలో మలుదేవి కాలువ దాటి వెళ్లాలి. ఈ కాలువ ఉధతంగా వర్షాకాలం ప్రవహిస్తే దాటి వెళ్లేందుకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను క్షేత్రస్థాయిలో ఉన్నత అధికారులు పరిశీలించి మలిదేవి కాలువపై బ్రిడ్జిని నిర్మించాలి లేదా ఉన్న బ్రిడ్జికి మరమ్మతులు చేయించాలని చుట్టుపక్కల గ్రామస్తులు, రైతులు, విద్యార్థులు కోరుతున్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

అంగన్‌వాడీ కుటుంబానికి రూ.50లక్షలు పరిహారం అందించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరయ్యేందుకు వెళుతూ రైలు ప్రమాదానికి గురైన అంగన్వాడీ వర్కర్ సుభాషిణికి ఆమె కుమారుడు విజయ్ కుమార్‌లకు ఎక్స్ గ్రేషియాగా రూ. 50 లక్షలు అందజేయాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం ఈ మేరకు అంగన్వాడి జిల్లా కమిటీ కలెక్టర్ ఎం.హరి నారాయణన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా కమిటీ నాయకులు మాట్లాడుతూ మృతి చెందిన వారి కుటుంబంలో అర్హులైన వారికి అంగన్‌వాడీ పోస్ట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. దీనిపై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ రూ.15 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని మీరు కోరిన విధంగా వారి కుటుంబంలో ఒక ఉద్యోగం ఇస్తామని తెలియజేశారు. యూనియన్ డిమాండ్ చేసినట్లు మృతుల ఒక్కొక్కరికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్న విజ్ఞప్తిని ప్రభుత్వానికి అందజేసి వారి సమాధానాన్ని తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ జిల్లా కమిటీ నాయకులు విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

పరిశీలిస్తున్న కమిషనర్

కౌంటింగ్ హాల్ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

సార్వత్రిక ఎన్నికల చివరి ప్రక్రియను అత్యంత ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు కౌంటింగ్ హాల్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని 117-నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ తెలిపారు. స్థానిక కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న కౌంటింగ్ హాల్ ఏర్పాట్లను నగర పాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం ఇఇ చంద్రయ్య, సిటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, పోలీసు విభాగం అధికారులతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 8 నియోజకవర్గాల ఎన్నికల ఫలితాలను ఈ కేంద్రం ద్వారా ప్రకటించనున్నామని తెలిపారు. స్ట్రాంగ్ రూముల భద్రత, కౌంటింగ్ హాల్‌లో జరిగే ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులకు పారదర్శకంగా ప్రదర్శించేందుకు వీలుగా భారీ టివిలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన అన్ని మార్గదర్శకాలు పటిష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పేరుకే వంద పడకల ఆస్పత్రి సౌకర్యాలు కల్పించడంలో విఫలం

ప్రజాశక్తి-కందుకూరు

పేరుకే 100 పడకల ఆస్పత్రి.. సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి పి మాలకొండయ్య అన్నారు. గురువారం కోటారెడ్డి భవన్లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు పేదలకు వైద్యం అందించడంలో గొప్పలు చెప్పుకుంటూ ప్రభుత్వ వైద్యశాలలో సౌకర్యాలు కల్పించడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. కందుకూరు ప్రభుత్వ వైద్యశాలలో సౌకర్యాలు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు గురవుతూ ప్రవేటు వైద్యశాల వైపు చూస్తున్నారన్నారు. కోట్ల రూపాయలు ఆస్పత్రి నిర్మాణాలకు ఖర్చు చేస్తూ కాంట్రాక్టర్ జేబునింపడానికే ప్రభుత్వాలు పనిచేస్తు న్నాయన్నారు.అందులో సౌకర్యాలు కల్పించడం లేదని అందుకే బుధవారం రోడ్డు ప్రమాదం జరిగిన యువకుడిని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొస్తే మా దగ్గర సరైన సౌకర్యాలు లేవని వెంటిలేటర్ సౌకర్యం లేదని చెప్పారన్నారు. మీరు మెరుగైన వైద్య కోసం ప్రయివేటు వైద్యశాలలను సంప్రదించాలని చెప్పడం కోస మెరుపుగా ఉందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి మాట్లాడుతూ ఇటీవల కందుకూరు హాస్పిటల్‌పై మెరుగులు దిద్ది ప్రభుత్వ వైద్యశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. అందులో సరైన సౌకర్యాలు కల్పించకుండా ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సేవ విభాగంలో వెంటి లెటర్ లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కందుకూరు వైద్యశాలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

ప్రజాశక్తి-కందుకూరు: 11 కేవీ ఉప్పు చెరువు ఫీడర్‌లో లైన్‌కు తగిలే చెట్టు కొమ్మలు తొలగించుటకు ఉదయం 7నుంచి 11:00 గంటల వరకు సరఫరా నిలుపుదల చేయబడునని ఎఇ టి.నరసింహం తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలోని జనార్ధన కాలనీ, దుర్గమ్మ టెంపుల్ ఏరియా, మగ్గల మిల్లు ఏరియా ,ఉప్పు చెరువు ,ఏకలవ్య నగర్, బృందావనం, మాయాబజార్ ప్రాంత విద్యుత్ వినియోగ దారులు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి సహకరించాలని కోరారు.

వృద్ధుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం జమ్మిపాలెం గ్రామానికి చెందిన ఎం. పెంచలయ్య (65) ఓవైపు వృద్ధాప్యం. మరోవైపు చేయి విరిగి బాధ పడుతుండడంతో అది తట్టుకోలేక బుధవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఈ మేరకు అతనిని నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. ఈ మేరకు కోవూరు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మృతుని కుటుంబానికి 'మారంరెడ్డి' నివాళులు

జమ్మిపాలెం గ్రామానికి చెందిన ఎం.పెంచలయ్య మృతదేహానికి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు మారంరెడ్డి వంశీధర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా. పెంచలయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలియజేశారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు.

డిగ్రీ పరీక్షల్లో 813 మంది విద్యార్థులు గైర్హాజరు

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీ అనుబంధ కళాశాలలో గురువారం నుండి డిగ్రీ పరీక్షలు ప్రారంభ మయ్యాయి. ఉదయం జరిగిన డిగ్రీ రెండవ సెమిస్టర్ పరీక్షలో మొత్తం 8958 మంది విద్యార్థులకు గాను 8145 మంది హాజరయ్యారు. 813 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని వర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ ఆర్ మధుమతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

అన్నదాత సుఖీభవ కార్యక్రమం

ప్రజాశక్తి-కందుకూరు

ఆకలితో ఉన్న వారి ఆకలి తీరుద్దాం వాళ్ల కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో మానవ సేవే మాధవ సేవ అంటూ నిరంతరం పేదవారి అవసరాలను తీర్చే దిశగా పయనిస్తూన్న శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా గురువారం విజయవాడ వాస్తవ్యులు కీ.శే.బైసాని గోపాలరావు వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ముందస్తు శుభాకాంక్షలు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు విడుదల కాకముందే కార్యకర్తలు, అభి మానులు తమ నాయకులకు ముందస్తు శుభాకాంక్షలు చెబుతుండడంతో అటు ప్రజలు, ఇటు ఓటర్లు అయోమయం చెందుతున్నారు. ఈ నెల 13వ తేదీన జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వచ్చే నెల 4వ తేదీన విడుదల కానున్న విషయం విధితమే. ఫలితాలు విడుదలైన అనంతరం విజేతలు ఎవరన్నది నిర్ధారణ అవుతుంది. పోలింగ్ ప్రక్రియ ముగిసిన మరుక్షణం నుంచే కార్యకర్తలు, అభిమానులు తమ పార్టీల అభ్యర్థులను కలిసి ముందస్తు శుభాకాంక్ష లు చెబుతుండడం గమనార్హం. రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సర్వేపల్లి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి, మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, కూటమి (టీడీపీ) అభ్యర్థి, మాజీ మంత్రి సోమిరెడ్డి చం ద్రమోహన్ రెడ్డి కార్యాలయాలు, గృహాల అభిమానులు, కార్యకర్తలతో సందడి వాతావరణం నెలకొంది. అభిమానులు, కార్యకర్తలు తమ నేతలు, అభ్యర్థులు చంద్ర మోహన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డిలకు ముందస్తుగా పూలమా లలు, బొకేలు అందించి అభినందిస్తున్నారు. కేకలు కట్ చేసి సన్నిహితులకు, స్నేహి తులకు పంచి పెడుతూ తమ ఆనందాన్ని చాటుకొంటున్నారు. ఫలితాలు వెల్లడి కాకముందే టీడీపీ, వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లుబీకుతుం డడం గమనార్హం. ఈ సందర్భంగా కాకాణి, సోమిరెడ్డి క్షేత్రస్థాయిలో పోలింగ్ సరళిపై ఆరా తీస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి ఆయా పార్టీల నేతలు, కార్యకర్తలు వచ్చి క్షేత్రస్థా యిలో పడిన ఓటింగ్ శాతంపై అంచనాలను గోవర్ధన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డిలకు వివరి స్తున్నారు. నియోజక వర్గంలో మనకు మంచి ఓటింగ్ పడిందని, ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారని, ప్రధానం గా మహిళలు, యువత, వలస ఓటర్ల నుంచి మంచి స్పందన వచ్చిందని, పలుచోట్ల పోలింగ్ రాత్రి 10 గంటల వరకు, కొన్ని పోలింగ్ బూత్‌ల్లో అర్ధరాత్రి, మరుసటి రోజు వరకు కొనసాగడానికి తమ పార్టీ విజయం వరిస్తుందనేందుకు కారణాలని అటు వైసీపీ, ఇటు టీడీపీ భావిస్తుండడం గమనించ దగ్గ విషయం. కూటమి విజయం తథ్యమని సోమిరెడ్డి, వైసీపీ మరోమారు అధికా రంలోకి వస్తుందన్న ధీమా వ్య క్తం చేస్తుండడం విశేషం. అంతేకాకుండా సహకరించిన నేతలకు మాజీ మంత్రి చంద్ర మోహన్ రెడ్డి, వైసీపీ కార్య కర్తలకు, స్థానిక నాయకులకు మంత్రి గోవర్ధన్ రెడ్డిలు కృతజ్ఞతలు తెలుపుతుండ డం గమనార్హం. దాంతో ఈ ఎ న్నికల్లో గెలుపు తమదేనన్న ధీమాను అటు టీడీపీ, ఇ టు వైసీపీలు వ్యక్తం చేస్తున్నట్లు అర్థం అవుతోంది. ఏదేమైనా ఈ ఎన్నికలకు సంబంధించి ఫలితాలు వెల్లడికాక ముందే గెలిచినట్లు అటు వైసీపీ, ఇటు టీడీపీలు సంబరాలు జరుపుకుంటుండడంపై సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు, తటస్థ ఓటర్లు విస్మయం చెందుతున్నారు. ఎ న్నికల ఫలితాలు విడుదల కాకముందే నియోజకవర్గంలోని గ్రామాల నుంచి వచ్చిన నేతలు, కార్యకర్తలు, అభిమానులతో వైసీపీ, టీడీపీ కార్యాలయాలు కోలాహలం గా కనిపిస్తున్నాయి.

సోమిరెడ్డికి పుష్పగుచ్ఛం

కాకాణి పుష్పగుచ్ఛం

ఎన్నికలకు సహకరించినందుకు ధన్యవాదాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సార్వత్రిక ఎన్నికలకు సహకరించిన ప్రజలకు కృష్ణపట్నం సిఐ కె. శ్రీనివా సులు ధన్యవాదాలు తెలిపారు. గురువారం ఆయన ఎస్ఐ జంపాని కుమార్ తో కలిసి తోటపల్లి గూడూరు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇటీవల ఎన్నికలు సజావుగా జరగడంలో సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన మరుసటి దినం చింతోపు గ్రామంలో జరిగిన స్వల్ప సంఘటనలు తమ దృష్టికి వచ్చాయన్నారు. సకాలంలో స్పందించి నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో గొడవలు నివారించేందుకు పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. ఇటువంటి సంఘటనలు పునరావతం కాకుండా పోలీస్ పరంగా అన్ని చర్యలు పటిష్టంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. గొడవల కారణంగా భవిష్యత్తు నాశ నమవుతుందని, ముఖ్యంగా యువత ఇది దృష్టిలో పెట్టుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసేవరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో పోలీసులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ శ్రీనివాసులు

చనిపోయిన జీవాలను చూపుతున్న దృశ్యం

పిడుగు పడి 8 జీవాలు మృతి

- త్రుటిలో తప్పించుకున్న కాపరులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట
మండలంలోని చౌట భీమవరం పొలాల్లో పిడుగులు పడి 8 జీవాలు మృతి చెందాయని బాధిత యజమానులు తెలిపారు. గురువారం మండలంలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం కురిసింది. రాజువోలు, గుడిపాడు, చౌట భీమవరం, దుబగుంట తదితర గ్రామాల్లో భారీ వర్షంతో పాటు పిడుగులు పడ్డాయి. పొలాల్లోకి వెళ్లిన జీవాలు మేతమేస్తుండగా అకస్మాత్తుగా అకాల వర్షం మొదలైంది. దాంతో జీవాలు ఆ ప్రాంతంలోని పెద్దమర్రిచెట్టు కిందకు వెళ్లాయి. జీవాల కాపరులు మాత్రం సమీపంలోని వేపచెట్టు కిందకు వెళ్లారు. భారీగా మెరుపులు ఉరుములు భయాందోళనలు కలిగించాయి. ఈ సందర్భంలో మర్రిచెట్టు పై పిడుగు పడటంతో అక్కడున్న జీవాలు కొన్ని పారిపోగా కొన్ని అక్కడికక్కడే పడి మృతి చెందాయని వాటి యజమానులు వాపోయారు. ఆరు మేకలు రెండు గొర్రెలు పిడుగుపాటుకు మృతి చెందాయని తెలిపారు. గ్రామానికి చెందిన దుర్గంపాటి కిష్టయ్యకు చెందిన మూడు గొర్రెలు, చిన్నయ్యకు చెందిన రెండు గొర్రెలు, మేకల హజరత్తయ్యకు చెందిన రెండు మేకలు, కోలమూరి హజరత్తయ్యకు చెందిన ఒక గొర్రె ఈ పిడుగుపాటుకు మృతి చెందాయని గ్రామ సర్పంచ్ లక్ష్మీనరసయ్య తెలిపారు. జీవాలతోపాటు ఆ చెట్టు కింద కాపర్లు కూడా ఉంటే పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని తెలిపారు. ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని వాపోయారు. ప్రభుత్వం నష్టపోయిన బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులకు నష్టపరిహారం కట్టించాలని సర్పంచ్ లక్ష్మీనరసయ్య, గ్రామ నాయకులు, బాధితులు కోరుతున్నారు.

పశుగ్రాసం కొరత

- రూ.15వేల పైనే ట్రాక్టర్ గడ్డి ధర
- మూగ జీవాల రోదన చూడలేక రైతుల ఆవేదన
- తక్కువ ధరకే పశువుల అమ్మకాలు

పశువులను అమ్ముకుంటున్న రైతులు

ట్రాక్టర్‌లోకి లోడు చేస్తున్న పశుగ్రాసం

ప్రజాశక్తి-ఉదయగిరి
వర్షాభావ ప్రభావంతో పశుగ్రాసానికి తీవ్రమైన కొరత ఏర్పడింది. పశువుల మేతకు వరిగడ్డి కొనాలంటే, ట్రాక్టర్ గడ్డి ధర రూ.15 వేలకు పైగా పలుకుతోంది. వాటికి పశు గ్రాసం కొనలేక.. మూగజీవాల రోదన చూడలేక.. రైతులు పాడి జీవనాధారమైన పశువులను తక్కువ ధరకే అమ్ముకోలు చేస్తున్నారు. ఉదయగిరి మండలంలో గోజాతి పశువులు 1540 ఉండగా, గేదె జాతి పశువులు 15474 ఉన్నాయి. గొర్రెలు 41479, మేకలు 21099 ఉండగా వాటిని జీవనాధారంగా మెట్ట ప్రాంతంలో అనేక కుటుంబాలు జీవిస్తున్నాయి. ఈ ఏడాది వర్షాభావంతో పశుగ్రాసానికి తీవ్రమైన కొరత ఏర్పడింది. పశువుల మేతకు వరిగడ్డి కొనాలంటే, ట్రాక్టర్ గడ్డి ధర రూ.15 వేలకు పైగా పలుకుతోంది. అంత డబ్బును గడ్డి కోసం వెచ్చించలేక పలువురు రైతులు తమ పశువులను తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. పాడి పశువులకు మేత సరిగాలేక పాల దిగుబడి తగ్గిపోయింది. దాంతో పాడి ఆధారంగా జీవనం సాగిస్తున్న కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి.

వర్షాభావంతో సమస్యలు
సరైన వర్షాలు పడకపోవడంతో చాలామంది రైతులు వరి సాగు తక్కువ చేశారు. సాగు చేసిన కొద్దిపాటి వరి కూడా నీళ్లు లేక చాలాచోట్ల ఎండిపోయింది. బోర్లలో నీరున్నా పొలాల్లో కొంతమేర వరి పంట చేతికి వచ్చింది. దాంతో వరిగడ్డికి తీవ్రమైన కొరత ఏర్పడి డిమాండ్ బాగా పెరిగింది. పశువుల మేత కోసం స్థానికంగా వరి గడ్డి అందుబాటులో లేక పోవడంతో రైతులు ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేయాల్సి వస్తోంది. ట్రాక్టర్ వరిగడ్డి తీసుకురావడానికి రూ.15వేలకు పైగానే ఖర్చు అవుతుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో రైతులు పాడిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. పశు గ్రాసం కొరతతో మైదుకూరు తదితర సంతల్లో పశువులను తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. గొర్రెలు, మేకల పెంపకందారులు వాటి యాతన చూడలేక ఖర్చు పెట్టలేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు.

గడ్డి విత్తనాలను వేసుకోవాలి..
- ఎడిఎ శశిధర్ పశుసంవర్థకశాఖ అధికారి
పాడి రైతులు తమ పొలాల్లో గడ్డి విత్తనాలు వేసుకోవాలి. పాడి రైతులకు ప్రభుత్వం ప్రతీ ఏడాది సబ్సిడీపై గడ్డి విత్తనాలు పంపిణీ చేస్తుంది. రైతులను పశువులను అమ్ముకోకుండా, గడ్డి విత్తనాలను సాగు చేసుకుంటూ పశువుల మేత కొరత రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలాన్నారు.

సంతకు పోలేక దళారులకు తెగనమ్ముకున్నాం..
మెట్టప్రాంత రైతుల ఆవేదన
- వరిగడ్డి లేకపోవడం వల్ల పశువుల మేతకు ఇబ్బంది పడ్తున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వరిగడ్డిని కొనుగోలు చేసి తెచ్చుకోవాలంటే ఖర్చు ఎక్కువ అవుతుంది. అలాగే దాణా ధరలు కూడా పెరిగాయి. పశువులకు మేత దొరకకపోవడం వల్లన పాలిచ్చే గేదెలను తక్కువ ధరకు అమ్ముకున్నాను.
- రైతులపై ప్రభుత్వాలు సబ్సిడీ పరికరాలు ఇవ్వకపోవడం సకాలంలో వర్షాలు కురగకపోవడంతో ఈ దుస్థితి ఎదురవుతుందని ప్రభుత్వ అధికారులు మెట్టప్రాంతంలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ఆదుకోవాలని ఉన్నత ప్రాంతరాయతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

దాడిపై ఖండన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట
మైపాడు హోటల్ నిర్వాకుడు సిహెచ్ శ్రీనివాసుల రెడ్డిపై అధికార పార్టీ నాయకులు దాడి చేయడాన్ని సిపిఎం మండల కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండించారు. గురువారం మైపాడు గ్రామంలోని శ్రీనివాసులు రెడ్డి నివాసం వద్ద ఆయన్ను సిపిఎం నేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన హోటల్‌కి వచ్చిన ఆర్డర్‌ను సప్లయి చేస్తున్న సమయంలో అధికార పార్టీ నాయకులు శ్రీనుపై దుర్భషలాడుతూ దౌర్జన్యానికి పాల్పడడం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. అధికారులు దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిప్పిరెడ్డి ప్రసాద్, మండల కార్యదర్శి కోటేశ్వరరావు, మండల నాయకులు చాన్‌బాషా, వేణు మాల్యాద్రి, దయాసాగర్, వాసు, మనోహర్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహంలో పొగాకు రైతులు

రైతులకు సంతృప్తినిస్తున్న పొగాకు ధరలు

ప్రజాశక్తి-మర్రిపాడు
ఈ ఏడాది పొగాకు కొనుగోలు ప్రారంభంలో కిలో పొగాకు ధర రూ.230లు పలికడంతో అధిక పెట్టుబడులు పెట్టినా.. ధరపై నిరాశ చెందినా.. రోజు రోజుకు పెరుగుతున్న ధరలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పొగాకు అమ్మకాలు చివరి దశలో కూడా ధర తగ్గకుండా ఉండాలని కోరుకుంటున్నారు. ఒకప్పుడు పొగాకు సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధరలు లేక రైతు కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. నాడు పగాకు అన్న పొగాకు నేడు సిరులు కురిపిస్తుంది. గత సీజన్‌లో 4660 హెక్టార్లలో పొగాకు పంట పండించగా ఈ ఏడాది 4930 హెక్టారులలో సాగు చేశారు. జిల్లాలో డిసిపల్లి పొగాకు వేలం కేంద్రాల్లో ప్రధాన వాణిజ్య పంటైన వర్జీనియా పొగాకు ధరలు ట్రిపుల్ సెంచరీ దాటింది. ఈ ధర చరిత్రలోనే అత్యధికం దాంతో రైతుల ఆనందానికి అవదుల్లేవు. పొగాకు వేలం కేంద్రంలో పొగాకు ధరలు రికార్డులు నమోదు చేస్తున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఈ సారి ధరలు అధరహో అనిపిస్తున్నాయి. డిసిపల్లి వేలం కేంద్రంలో గరిష్ట ధర రూ.301 పొగాకుకు డిమాండ్ ఉండడంతో గ్రేడ్లతో సంబంధం లేకుండా పొగాకు కొనుగోలు చేసేందుకు వ్యాపారులు పోటీపడుతున్నారు. గత సీజన్‌తో పోలిస్తే ఈ సారి సరాసరి ధర రూ.58 పెరిగింది. పొగాకు పంట పుట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు అత్యధిక స్థాయి ధర పలకడంతో రైతుల ఆనందానికి అవధుల్లేవు.

ఆలయంలో చోరీకి యత్నం

ప్రజాశక్తి-సంగం
సంగంలోని పెన్నానది ఒడ్డున ఉన్న గంగమ్మ, పోలేరమ్మ తల్లి ఆలయాల్లో చోరీకి యత్నం జరిగింది. దుండగులు ఆలయం ప్రాంగణంలో ఉన్న సిసి కెమెరాను ధ్వంసం చేసి, గంగమ్మ తల్లి ఆలయంలో తలుపులు పగులగొట్టే ప్రయత్నం చేశారు. అనంతరం పోలేరమ్మ తల్లి ఆలయంలో తాళాలు పగుల గొట్టి చోరీకి ప్రయత్నించారు. ఉదయాన్నే ఆలయానికి వచ్చిన పూజారి చోరీయత్నం జరిగిందని గమనించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నాగార్జున రెడ్డి ఆలయానికి వచ్చి వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

తీరంలో దాహం కేకలు..

- సర్వసభ్య సమావేశంలో సర్పంచి ఆందోళన

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలం లోని సాలిపేట, మూర్చంపేట, కర్లపాలెం తదితర తీర ప్రాంత గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చినట్లు కర్లపాలెం సర్పంచి చాపల రమణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా రక్షిత నీటి పథకాలు పనిచేయకపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడింది. లక్షలాది రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన రక్షిత నీటి పథకం మరమ్మతులకు గురి కావడంతో నీటి సరఫరా ఆగిపోయింది. ఈ సమస్య పరిష్కారం చేయాలని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన ఫలితం కనిపించలేదన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వై.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సాధారణ మండల సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. పగిలిపోయిన పైపులైన్‌ని మరమ్మతు చేసి తాగునీరు విడుదల చేయాలని కోరారు. అసలే ఎండలు మండుతూ ఉండడంతో నీటి కోసం ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న స్థలాల్లో సౌకర్యం కల్పించాలని, మజ్జిగ అందజేయాలని స్థానిక సర్పంచులు అధికారులను కోరారు. ఉపాధిహామీ పనుల దగ్గర తాగునీరు సరఫరా లేకపోవడంతో వేలాది మంది కూలీలు ఆందోళన చెందుతున్నారు. ఉపాధి హామీ పని ప్రదేశాల్లో గాయాలైన కూలీలకు మందులు వేయడానికి ఎలాంటి ఏర్పాట్లు లేవన్నారు.కనీసం ఫస్ట్ ఎయిడ్ బాక్స్ కూడా లేదని ఎన్ ఆర్ జి ఎస్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఉపాధి కూలీలు అవస్థలు పడుతున్నట్లు సర్పంచులు అధికారులను నిలదీశారు. గుడ్లూరు బాజర్ల గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో తరచుగా అంతరాయం కలుగుతుందని రాచర్ల సర్పంచి వెంకటేశ్వర్లు గుడ్లూరు సర్పంచి శంకర్ అన్నారు. రాచర్ల గ్రామంలో గృహాలపై కరెంటు లైన్ ఉందని దానిని సరిచేయాలని రాచర్ల సర్పంచి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. గుడ్లూరు, పురేటిపల్లిలో రైతు భరోసా సచివాలయం కేంద్రాలు నిర్మాణంలో అర్ధాంతరంగా ఆగిపోయాయని అవి అంటేనే పూర్తి చేయాలన్నారు. పూర్తయిన భవనాలను అధికారులకు అప్పగించకుండా కాంట్రాక్టర్లు అడ్డుకుంటున్నారని కొందరు కార్యదర్శులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యల పరిష్కారం కోసం అధికారులు వెంటనే పనిచేయాలని ఎంపిడి అధికారులను ఆదేశించారు. 60 సంవత్సరాలు దాటిన వారందరికీ బీసీజి ఇంజక్షన్లు తప్పనిసరిగా వేయించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ మారుతీ రావు తెలియజేశారు. టీబీ వ్యాధి రాకుండా నివారించగలుగుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

టిడిపినేత శ్రీనుకు అభినందనలు



ప్రజాశక్తి - కావలి : స్థానిక 23వ వార్డులో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి శ్రీ కావ్య క్రిష్ణారెడ్డిని, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను వార్డులో మెజార్టీ కోసం ఎండను లెక్కచేయకుండా తెలుగుదేశం పార్టీని విజయం వైపు నడిపించిన ఆలా శ్రీను, వార్డు నాయకులకు, కార్యకర్తలకు, వలంటీర్లను గురువారం టిడిపి అభ్యర్థి దగ్గుమాటి (కావ్య) క్రిష్ణారెడ్డి ఘనంగా అభినందించారు. ఆలా శ్రీను నివాసంలో కష్టపడిన ప్రతి ఒక్కరినీ సన్మానించి, వారికి భోజనాలు ఏర్పాటు చేసి, ప్రతి ఒకరికి స్వీట్ బాక్స్‌లు అందజేశారు. వారందరికీ పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

అంగన్‌వాడీ కుటుంబానికి నష్టపరిహారం అందజేయాలి

ప్రజాశక్తి-అనంతసాగరం
సార్వత్రిక ఎన్నికల విధులకు వెళ్తూ రైలు ప్రమాదంలో మరణించిన అంగన్‌వాడీ వర్కర్ సుభాషిణి, ఆమె కుమారుడు విజయ్ కుమార్‌లకు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు నాయకులు నాగమణి, లక్ష్మి, సునీత, నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విధులకు వెళ్లిన అనేక మంది అంగన్‌వాడీ వర్కర్‌లు చాలా ఇబ్బందులు పడి ఎన్నికల విధులకు నిర్వహించారు. కానీ అంగన్‌వాడీలో ఒకరైన సుభాషిణి, ఆమె కుమారుడు విజయ్‌కుమార్ ఎన్నికల విధులకు హాజరు అవుతూ రైలు ప్రమాదంలో మరణించడం బాధాకరం అని, ఆమె కుటుంబానికి రూ.15లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వారి కుటుంబానికి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు, అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కమిటీ సంతాపం తెలిపింది.

ప్రమాదకరంగా మారిన రోడ్డు

ప్రమాదకరంగా ఘాట్ రోడ్డు

ప్రజాశక్తి-ఉదయగిరి
ఇటీవల కురిసిన వర్షానికి కొట్టుకొని పోయిన ఘాట్ రోడ్డు ప్రమాదకరంగా మారి ప్రమాదాలకు అడ్డాగా మారిన మెటల్ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం, రైతుసంఘం నాయకులు కోరారు. గురువారం వారు మాట్లాడుతూ ఉదయగిరి నుంచి కొండకింద పల్లెలకు వెళ్లే ఘాట్ రోడ్డు కొట్టుకొని పోవటంతో ద్విచక్ర ఆటోలు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులతో గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. పూర్తిగా తారు రోడ్డు లేకపోవడంతో మెటల్ రోడ్డు కురిసిన వర్షానికి కొట్టుకుపోయిందన్నారు. ఉదయగిరి నుంచి సుమారు ఏడు గ్రామాలకు ఈ రోడ్డు నుంచే నిరంతరం రాకపోకలు సాగుతూ ఉంటాయని ద్విచక్ర వాహనాలు ఆటోలలో మాత్రమే ఈ రోడ్డు వెంట ప్రయాణం సాగించాల్సి ఉంది. సాధారణంగానే అరకొర ఉన్న రోడ్డు ఈ వర్షానికి మరింత దెబ్బ తినడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డు కొట్టుకుపోయిన ప్రదేశంలోమరమ్మతులు చేయించి కొండ గ్రామాల ప్రజలకు ప్రమాదాలు జరగకుండా ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ఫర్దిన్ భాషా, రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య ఎంపిటిసి కాకు విజయ కోరారు.

డెంగీ నివారణపై అవగాహన ర్యాలీ

ఉదయగిరిలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-ఉదయగిరి
జాతీయ డెంగీ దినోత్సవం పురస్కరించుకొని గురువారం స్థానిక పట్టణంలో గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి శివకల్పన ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులైన డెంగీ, మలేరియా, ఫైలేరియా మొదలగు వ్యాధులు దోమ కాటు వల్ల సంభవిస్తాయని పైవ్యాధుల బారిన పడకుండా ఉండటానికి ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిబద్ధతతో పాటించవలెనని తెలిపారు. శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించి నిద్రపో పోయేటప్పుడు దోమతెరలు వాడవలెనని తెలిపారు. కార్యక్రమంలో ఉదయగిరి సబ్ యూనిట్ అధికారి అధికారులు ఎస్‌జి నౌషాద్ బాబు, వైద్యాధికారి డాక్టర్ శివకల్పన, హెచ్ఇఒ వెంకటసుబ్బయ్య, సి హెచ్ ఒ శివకుమారి, ఎం పి హెచ్ ఎ, ఎఎన్ఎంఎస్, ఎంఎల్‌పిహెచ్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారులు డాక్టర్ గోపినాథ్, డాక్టర్ శాంతి ఆధ్వర్యంలో జాతీయ డెంగీ దినోత్సవం నివారణ, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని నివారిద్దాం.. నినాదంతో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలన్నారు. డెంగీ వ్యాధి రాకుండా, దోమలు కుట్టకుండా ప్రతిఒక్కరూ దోమ తెరలు వాడాలని సూచించారు. రానున్న వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూచుకోవాలని, ప్రతి శుక్రవారం ఇంటి లోపల, చుట్టు పక్కల వారం పైబడిన నీటి నిల్వలను తొలగించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఇఒ కొండారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మర్రిపాడులో..

రూ.60వేలు విరాళం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.10వేల వంతున మొత్తం రూ.60వేలు నగదును దాతృత్వం చేశారు. గత కొన్ని నెలలుగా ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన ప్రజలకు, వారి ఖర్మకాండల ప్రక్రియ కోసం నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీ కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు చేస్తున్న రూ.10వేల ఆర్థిక సహాయం కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. గురువారం ఆత్మకూరు పట్టణంలో శ్రీ నిత్య అన్నదాత శ్రీ కంచి పరమేశ్వర్ రెడ్డి చేసిన దాతృత్వం 17వ వార్డు పరిధిలోని షేక్ ఖాదర్ బాషా (64), మూడవ వార్డు పరిధిలోని కొప్పవరపు వెంకట శేషయ్య (80), 12వ వార్డులో పరిధిలోని మాముడూరు గోపికృష్ణ (37), 9వ వార్డు పరిధిలోని దేవరపల్లి లక్ష్మమ్మ (77), 11వ వార్డు పరిధిలోని తంగిళ్ళపల్లి పెద్ద లక్ష్మమ్మ (78), 12వ వార్డు పరిధిలోని కటారి నాగరాజు (43) ఇటీవల కాలంలో మృతి చెందారు. ఈ కుటుంబాలను పరామర్శించిన కంచి పరమేశ్వర రెడ్డి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున రూ.60 వేలు దాతృత్వం చేశారు. ఈ సందర్భంగా శ్రీ కంచి పరమేశ్వర్ రెడ్డి పేదల కుటుంబాలకు తానెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించాడు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమకు రూ.10వేలు దాతృత్వం చేసిన నిత్య అన్నదాత శ్రీ కంచిపరమేశ్వర్ రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ శోకసంద్రంలో మునిగిపోయి పుట్టెడు కష్టాల్లో ఉన్న తమకు ఈ కష్టకాలంలో ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న తమకు డెత్ ఫ్రీజర్, కైలాస రథము, రూ.10వేలు ఆర్థిక సాయం అందించిన పరమేశ్వర్‌రెడ్డికి జీవితకాలం రుణపడి ఉంటామని కన్నీటి పర్వంతమయ్యారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందుకుంటున్న బాధిత కుంటుంబసభ్యులు

వ్యాక్సినేషన్ పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి
అడల్ట్ బిసిసి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ ఎం.శివకల్పన పరిశీలించారు. గురువారం పట్టణంలోని సచివాలయం బిట్-3లో సిబ్బంది అందిస్తున్న అడల్ట్ బిసిజి టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు క్రితం క్షయ వ్యాధి వచ్చి తగ్గిన వారికి, షుగర్ వ్యాధిగ్రస్తులకు, పొగ తాగే వారికి, బిఎంఐ 18 కన్నా తక్కువగా ఉన్న వారికి, క్షయ వ్యాధిగ్రస్తులకు దగ్గర సంబంధం ఉన్న వారికి, 18 సంవత్సరాలు పైబడిన వారికి ఈ టీకాలు అందజేయబడతాయని తెలిపారు. మండలంలోని 12 సచివాలయాల పరిధిలో ప్రతి గురువారం రోజు అడల్ట్ బిసిజి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గండిపాలెం పిహెచ్‌సి ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి వీరేంద్ర, ఎంఎల్‌హెచ్ పిడి రామారావు, సచివాలయ ఎఎన్ఎం నూర్జహాన్, ఆశాకార్యకర్తలు లక్ష్మి, అంకమ్మ పాల్గొన్నారు.

కష్టపడిన వారికే ప్రాధాన్యత

ప్రజాశక్తి-ఉదయగిరి
టిడిపి గెలుపునకు, ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపునకు కష్టపడిన వారికే మొదటి ప్రాధాన్యత ఉంటుందని పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబుయాదవ్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో టిడిపి నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పార్టీని కష్టాల్లో వెంటనే నడిపించిన ప్రతి కార్యకర్త ఆర్థిక స్థితిగతులు మారుతాయని ఆ దిశగా మొదటి ప్రాధాన్యత వారికే ఉంటుందన్నారు. అవకాశవాదులకు ఎటువంటి ప్రాధాన్యత ఉండబోదని లక్ష ఓట్లతో ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలవబోతున్నారని అదే దిశగా ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ఘనవిజయం సాధిస్తున్నారన్నారు. ప్రతి నాయకులు, కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. కార్యకర్తలు పటిష్టంగా ఉంటే పార్టీ గట్టిగా ఉంటుందని అధికారం రాగానే పార్టీ నమ్ముకున్న వారికి ఫ్యాక్టరీ ఉద్యోగం మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందరం కలిసి సమిష్టిగా పని చేసినందున తెలుగుదేశం పార్టీ గెలుపు తథ్యమన్నారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్యమని రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, ఎస్‌సిసెల్ మండల అధ్యక్షులు రాజా, మాజీ కన్వీనర్ నరసింహులు, మాజీ ఎంపిపి రవీంద్రబాబు, మండల టిడిపి నాయకులు సంధాని, అఖిల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చెంచలబాబుయాదవ్

సుధాకర్ వ్యాఖ్యలు వక్రీకరణ

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అలహరి సుధాకర్ ఎన్నికలు జరిగే రోజు ఓటర్లను ఉద్దేశించి పెట్టిన వీడియోను కొందరు వక్రీకరించారని, ఇది సరికాదని జనసేన పార్టీ నాయకులు తిరుమలశెట్టి సుధీర్ ప్రకటనలో తెలిపారు. అందులో మంచికి ఓటు వెయ్యండి.. కావలి కనకపట్నం చేసుకుందాము.. అని చెప్పారన్నారు. "మీరు ఎవరికైనా వెయ్యండి.. అంటే ఆలోచించి వెయ్యండి.. అనే.. కానీ గత 10 సంవత్సరాలుగా ఏమీ చేయని వైసిపికి వెయ్యండి.. అని అర్థం కాదన్నారు. అర్థం చేసుకోలేని వారికి ఏం చెప్పినా అనవసరమన్నారు. అళహరి సుధాకర్ వైసిపితో లోపాయికార ఒప్పందం చేసుకొని ఉంటే ఇప్పటికే ఎన్నో కోట్లు సంపాదించించి ఉండేవాళ్లమన్నారు. అలానే పొద్దున వైసిపిని తిట్టి, సాయంత్రం ఎంఎల్ఎ ఇంటికి వెళ్లి కవర్లు తెచ్చుకునే రకం కాదని అనవసరంగా సుధాకర్‌పై అవాకులు, చవాకులు పేలితే ఊరుకోబోమన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది
గొల్లమూడి సునీత, W/o **వెంకారెడ్డి,** ఆదిత్యనగర్, 2వ వీధి, D.No.27-1-1478, చిల్డ్రన్స్‌పార్క్ ఏరియా, నెల్లూరు-524002. **తేది:05-05-2024** న నెల్లూరులో జెరాక్స్ సెంటర్ నుండి మా ఇంటికి వచ్చు సమయంలో ఎన్నికల ర్యాలీలో చిక్కుకొని నా బ్యాగ్ మరియు అందులోని నా **ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. N4081394** పోయినది. దొరికినవారు తెచ్చి ఇవ్వవలసినదిగా మనవి.
సెల్: **9966634565**

పాస్‌పోర్ట్ పోయినది
గొల్లమూడి వెంకారెడ్డి, S/o **నారాయణ రెడ్డి,** ఆదిత్య నగర్, 2వ వీధి, D.No.27-1-1478, చిల్డ్రన్స్‌పార్క్ ఏరియా, నెల్లూరు-524002. **తేది:05-05-2024** న నెల్లూరు లో జెరాక్స్ సెంటర్ నుండి మా ఇంటికి వచ్చు సమయంలో ఎన్నికల ర్యాలీలో చిక్కుకొని నా బ్యాగ్ మరియు అందులోని నా **ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.M9221072** పోయినది. దొరికినవారు తెచ్చి ఇవ్వవలసినదిగా మనవి.
సెల్: **9618368991**

పాస్‌పోర్ట్ పోయినది
పొనకా గోవింద రెడ్డి, S/o **పొనకా వీరారెడ్డి,** 3-3, రామాలయం దగ్గర, అన్నారెడ్డిపాలెం, దువ్వూరు, సంగం, SPSR నెల్లూరు జిల్లా. **తేది:05-05-2024** న నెల్లూరులో జెరాక్స్ సెంటర్ నుండి మా ఇంటికి వచ్చు సమయంలో ఎన్నికల ర్యాలీలో చిక్కుకొని నా బ్యాగ్ మరియు అందులోని నా **ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం.N3640959** పోయినది. దొరికినవారు తెచ్చి ఇవ్వవలసినదిగా మనవి.
సెల్: **9440276950**

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 983 / 2023
M/s. Canara Bank, (e-Syndicate Bank)
Rep.by its Chief Manager, Main Branch, Brindavanam, Nellore City, SPSR Nellore District. - Plaintiff
Vs
1. Patan Sameena
2. Patan Siraj Basha - Defendants
Notice
D1. Patan Sameena, S/o **Siraj Basha,** R/o D.No. 24/2/1191, Ramnagar, Dargamitta, Nellore City, SPSR Nellore District.
D2. Patan Siraj Basha, S/o **Ahmed Khan,** R/o D.No.24/2/1191, Ramnagar, Dargamitta, Nellore City, SPSR Nellore District.
పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే19-7-2024** దిన వాయిదా ఉన్నది. ఆరోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పి.చందన, B.Com., B.L.,
ఎం.ఉపేంద్ర, B.A., B.L.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

Before The Hon'ble Ist Addl. Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 78 / 2023
Mandati Srinivasulu - Claimant
Vs
1. Mathikayala Ravi
and 2 others - Respondents
Notice to 1st Respondent
Mathikayala Ravi,
S/o **Venkataiah,** Chipinapi Village, Kaluvoy Mandal, SPSR Nellore Dist.
పై నెంబరున క్లయిమెంట్ మీపై యాక్సిడెంట్ నష్టపరిహారము కోరుతూ పైన తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే28-5-2024** దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవల సినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
కె.ఎన్.ప్రణయరాజ్, ఎం.బి.ఎ., ఎల్.ఎల్.బి.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.